నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




సామాన్యుల బాధలు గుర్తెరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ మరో మానవీయ పథకానికి రూపకల్పన చేశారు. కేంద్రంలోని మోదీ సర్కార్ పేదల ఇండ్లల్లో క్రమంగా గ్యాస్ పొయ్యిలను ఆర్పే ప్రయత్నాలు చేస్తుంటే సీఎం కేసీఆర్ విరుగుడు ఆలోచన చేస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వంట గ్యాస్ సిలిండర్ ధరను భారీగా తగ్గిస్తామని ప్రకటించారు. కేంద్రం పెంచే ధరలతో సంబంధం లేకుండా రూ.400కే సిలిండర్ అందజేస్తామని వెల్లడించారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 11.13 లక్షల వంట గ్యాస్ సిలిండర్లు ఉండగా ప్రతి నెలా 3.65లక్షల సిలిండర్లు రీఫిల్ అవుతున్నట్లు అంచనా. వారందరికీ ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం రూ.600భారం తగ్గనున్నది. పేదలు, ముఖ్యంగా మహిళలు కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పథకాలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే సాధ్యమంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

₹ వివరాలు 4లో..

# ₹400కే సిలిండర్

## మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీఆర్ఎస్




- సామాన్యుల కష్టాలు గుర్తెరిగిన సీఎం కేసీఆర్
- అధికారంలోకి రాగానే అమలుకు శ్రీకారం
- ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై రూ.600పైనే భారం భరించనున్న ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 11.13 లక్షల కనెక్షన్లు
- నెలకు వినియోగదారులపై తగ్గనున్న భారం రూ.22 కోట్లు



సూర్యాపేటలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## కాంగ్రెస్ గ్యారెంటీ నవ్వుల పాలు

8లో..

- 60 ఏండ్లు ఆగం చేసి కొత్తగా ఏదో చేస్తామంటే ఎట్లా?
- ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష
- అందుకే ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

### ఆ పార్టీని, నాయకులను ప్రజలు నమ్మడం లేదు

'60 ఏండ్లు ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ కొత్తగా ఏదో చేస్తామని వస్తున్నది. ఆ పార్టీని, నాయకులను జనం నమ్మడం లేదు. సాధ్యంకాని గ్యారెంటీ హామీలను చూసి నవ్వుకుంటున్నారు' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట, ఆత్మకూర్ (ఎస్) మండలాల పరిధిలోని బావ్‌సింగ్ తండా, కుప్పిరెడ్డి గూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని, కాంగ్రెస్, బీజేపీ కుప్పిగంతులను విశ్వసించరని స్పష్టం చేశారు.

*– సూర్యాపేట టౌన్, అక్టోబర్ 19*

## 31న హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్

- ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శానంపూడి

3లో..



హుజూర్‌నగర్‌లో సీఎం కేసీఆర్ సభ కోసం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి తిప్పన విజయసింహారెడ్డి

## కాంగ్రెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అందరికీ సంక్షేమ పథకాలు
- పార్టీ మ్యానిఫెస్టోను గడప గడపకూ వివరించాలి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- నడిగూడెం, అనంతగిరిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



అనంతగిరిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

7లో..